రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని మోడీకి వినతి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రాష్ట్ర అభివృద్ధికి, విభజన హామీలను అమలు చేయాలని జనసేన పార్టీ ఎంపీలు వల్లభనేని బాలశౌరి, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ప్రధానమంత్రి మోడీని కోరారు. మంగళవారం వారు పార్లమెంటులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అభివృద్ధిని ముందుండి నడిపించాలని కోరినట్టు ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు, కేంద్ర నుంచి రావాల్సిన గ్రాంట్స్‌పై మాట్లాడినట్టు తెలిపారు.

మోడీతో ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్, బాలశౌరి

గ్రామీణ పాలనను గాడిలో పెడతాం

సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గ్రామీణ పాలనా వ్యవస్థను చక్కదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాల్లో ఆయన అధికారులతో సమీక్షా సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమీక్షలో ఆయా శాఖల వారీగా బడ్జెట్ కేటాయింపులు, చేపట్టిన పనులు, పూర్తిచేసేందుకు అవసరమైన నిధుల వివరాలపై చర్చించారు. జడ్‌పి సమీక్షలో జడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామచంద్రమూర్తి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు వాటితో చేపట్టిన పనులను ఉపముఖ్యమంత్రికి వివరించారు. రూ.203 కోట్లు జడ్‌పి సాధారణ నిధులతో 472 పనులు చేపట్టగా రూ.121 కోట్లతో 281 పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 191 పనులకు రూ.91.77 కోట్లు అవసరమన్నారు. కాకినాడ జిల్లా పరిధిలో రూ.4.39 కోట్ల సాధారణ నిధులతో 269 పనులు చేపట్టామన్నారు. రూ.2.35 కోట్లతో 233 పనులు పూర్తయ్యాయన్నారు. మిగిలిన 31 పనులు పూర్తి చేసేందుకు రూ.85.45 లక్షలు అవసరమన్నారు. 2019 -2021 కాలానికి ఇసుక సీనరేజ్ సుమారు రూ.101 కోట్ల మొత్తాన్ని, 16.41 కోట్ల జడ్‌పి, మండల పరిషత్, పంచాయతీలకు జమచేయలేదన్నారు. జిల్లాలో 1 జడ్‌పిటిసి, 13 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని ఆర్‌డబ్ల్యుఎస్ పథకాలపై శాఖ ఎస్ఇ ఎన్‌విఎ.సత్యనారాయణ మంత్రికి వివరించారు. జల్ జీవన్ మిషన్ కింద రూ.1650 కోట్ల అంచనాతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని 12 నియోజక వర్గాల పరిధిలో 32 మండలాలకు నీరందించేందుకు ప్రతిపాదించామన్నారు. పనులను మెగా సంస్థకు అప్పగించామన్నారు. వాటర్ గ్రిడ్, హెడ్ వర్క్స్ కోసం భూసేకరణ పూర్తికాకపోవడంతో పనులు సాగలేదని తెలిపారు.

పంచాయితీలు సేకరించుకున్న జనరల్ ఫండ్ నిధులు సిబ్బంది జీతాలకే సరిపోవనందున, వాటికి తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణకు తగిన ఆదాయ వనరులు ఉండటం లేదని, అందువలన 15వ ఆర్థిక సంఘం నిధులను మళ్లించారని డిపిఒ భారతీ సౌజన్య మంత్రికి తెలిపారు. జిల్లాలో 10 గ్రామపంచాయతీలను మునిసిపాలిటీలలో విలీనానికి ప్రతిపాదించనందున వాటికి ఎన్నికలు జరుగలేదన్నారు.

అటవీ శాఖ సమీక్షలో జిల్లాలో 565 చదరపు కిమీ విస్తీర్ణంలో 18.68 శాతం భూభాగంలో అడవులు ఉన్నాయని, ఏలేశ్వరం మండలంలో బెంటిఫాయల్ అడవులు, తాళ్లరేవు మండలంలో మడ అడవులు ఉన్నాయని, వనాల అభివృద్ధికి ఈ సంవత్సరం రూ. 9.92 కోట్లు నిధులు జారీ చేశారని డిఎఫ్ఒ ఎ.భరణి మంత్రికి తెలిపారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాన్ని త్వరలో ప్రారం భానికి సిద్ధం చేయాలని ఎపి స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ మెంబర్ సెక్రటరీ డాక్టర్ వై.అపర్ణను ఉపముఖ్యమంత్రి కోరారు.

సమీక్ష అనంతరం మంత్రి పవన్‌కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఇసుక ద్వారా ఏటా రూ.వేయి కోట్లు ఆదాయం వస్తున్నా గత ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా పంచాయతీలకు సీనరేజిని కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదన్నారు. ఫలితంగా నిధులు ఆగిపోయాయన్నారు. మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందిస్తామన్నారు. కాకినాడకు తలమానికంగా ఉన్న హోప్ ఐలాం డ్‌ను ఏకో టూరిజం పార్కుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అక్కడ అరుదైన జంతుజాలం ఉందని, వాటికి హాని కలగకుండా అభివృద్ధి చేస్తామన్నారు. కోరింగ ఏకో పార్కును పర్యాటక కేంద్రంగా మారుస్తామన్నారు. ఉప్పాడలో ఏటా 20 అడుగుల మేర సముద్రం ముందుకు చొచ్చుకొస్తుందన్నారు. బుధవారం ఈ ప్రాం తాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల కాలుష్యంపై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచిం చామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో కాలుష్యం అధి కంగా ఉందని ప్రాథమిక నివేదిక వచ్చింది. పర్యావరణ శాఖపై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామన్నారు. కాలుష్యం తగ్గించే పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. సముద్ర తీరాన్ని రక్షించే మడ అడవుల రక్షిం చుకోవడం అందరి బాధ్యత అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో మడ అడవుల్ని నరికేసి అక్కడ ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలో, అటవీ శాఖలో చాలా ఖాళీలు ఉన్నాయి. దీనిపై దృష్టి పెడతామన్నారు. రాజమండ్రిలో ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం ప్రారం భానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అదృశ్యం అవుతున్న ఆడబిడ్డల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని, దీనిని కేబినెట్‌లో పెడతామన్నారు. ఈ సమావేశంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎంఎల్ఎలు వనమాడి వెంకటేశ్వరరావు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ, జ్యోతుల నెహ్రూ, ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్

రాక్ పరిశ్రమ ఎదుట ఆందోళన కొనసాగిస్తున్న కార్మికులు

యాజమాన్యం నిర్లక్ష్యంపై ఆగ్రహం

-కొనసాగిన రాక్ సిరామిక్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మికుల పక్షాన చేసిన వ్యాఖ్యలపై రాక్ సిరామిక్ యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంపై సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాక్ సిరామిక్ పరిశ్రమ గేటు ఎదుట మంగళవారం కార్మికులు తమ ఆందోళనను కొనసాగించారు. ఈ నేపథ్యంలో తొలగించిన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో యాజమా న్యం కొంత నగదును వేయడాన్ని గుర్తించిన కార్మి కులు యాజమాన్యంను ప్రశ్నించారు. ఒకపక్క కార్మిక శాఖలో చర్చలు జరుగుతున్నాయని, కార్మికుల నుంచి ఎటువంటి సంప్రదింపులు లేకుండా తమ అకౌంట్లలో డబ్బులు ఎందుకు వేశారని నిలదీశారు. ఈ నెల 11న కార్మిక శాఖ కార్యాలయంలో చర్చలు నిర్వహించి కార్మి కులను తిరిగి చేర్చుకునేలా చేస్తామని కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారని, ఈ తరుణలో ఏ ప్రాతిపదికపై డబ్బులు వేశారని ప్రశ్నించారు. దీంతో యాజమాన్యం ప్రతినిధులు కార్మికుల అకౌంట్‌లలో డబ్బులు వేశామని, తొలగించిన కార్మి కులకు, పరిశ్రమకు సంబంధం లేదని సమాధానం చెప్పడాన్ని క్రాంతికుమార్ తప్పుపట్టారు. కార్మికులను తిరిగి పరిశ్రమలోకి పంపిస్తామని చెప్పడానికి మంత్రి ఎవరని అడగటం చూస్తుంటే యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు. ఇష్టారాజ్యంగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను అకారణంగా తొలగించిన విధంగానే రాష్ట్ర మంత్రి పట్ల యాజ మాన్యానికి ఉన్న చులకన భావాన్ని తేటతెల్లం చేస్తుం దన్నారు. కార్మిక చట్టాలను లెక్క చేయకుండా వ్యవ హరిస్తున్న యాజమాన్యంపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గంగాధర్, సతీష్, రామకృష్ణ, వర ప్రసాద్, మల్లికార్జునరావు, గంగాధర్, క్రాంతి, మంగా రావు,అర్జున్ రావు, మూర్తి, సత్యనారాయణ, చంద్ర న్న, ప్రభుదాస్, రామచంద్రయ్య, రాజబాబు, సతీష్ కుమార్, శివ నారాయణ, సుబ్బారావు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

ప్రజాశక్తి - కోటనందూరు

క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహి స్తానని తుని ఎంఎల్ఎ యనమల దివ్య అన్నారు. మంగళవారం తుని పట్టణం నెహ్రూ నగర్‌కు చెందిన కిక్ బాక్సింగ్ ఛాంపియన్ కాణిరేగుల రాణి ఎంఎల్ఎను మర్యాదపూర్వకంగా కలిశారు. స్టేట్ ఫస్ట్ గోల్డ్ మెడల్ సాధించిన రాణి ఈనెల 22న కోయంబత్తూరులో జరిగే నేషనల్ పోటీలకు ఎంపిక యింది. గతంలో జాతీయ స్థాయిలో ఆరు గోల్డ్, రెండు సిల్వర్ పతకాలను సాధించిన రాణి, స్టేట్లో కూడ రెండు గోల్డ్, మూడు సిల్వర్ మెడల్స్ సాధిం చింది. నేషనల్ పోటీలకు ఎంపికైన రాణిని ఎంఎల్ఎ యనమల దివ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కుసుమంచి శోభారాణి, జన సేన నాయకులు శివ, వాడపల్లి రాము పాల్గొన్నారు.

కిక్ బాక్సర్ రాణిని అభినందిస్తున్న యనమల దివ్య

టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య కొట్లాట

తాటిపాకలో ఉద్రిక్తత, ఇరుపక్షాలపై కేసుల నమోదు

ప్రజాశక్తి - కోటనందూరు

రోడ్డుపక్కన కూర్చునేందుకు నిర్మించిన రచ్చబండకు రంగులు మార్చిన వివాదంలో టిడిపి, వైసిపి గ్రూపులు కొట్లాటకు దిగారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి.. మండలంలోని తాటిపాక గ్రామ శివారు రోడ్డుపక్కన కూర్చునేందుకు గతంలో వైసిపికి చెందిన వారు రచ్చబండను నిర్మించారు. దానికి వైసిపి రంగులు వేశారు. అయితే దానిపై రేకులను టిడిపికి చెందిన వారు వేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు ఆ రచ్చబండకు వేసిన వైసిపి రంగుల స్థానంలో తెల్లటి రంగును వేశారు. ఎన్నికల అనంతరం టిడిపి ప్రభుత్వం ఏర్పడటంతో మంగళవారం ఆ రచ్చబండకు పసుపు రంగును టిడిపి శ్రేణులు వేశాయి. దీంతో అటు వైసిపి, ఇటు టిడిపి కార్యకర్తలు కొట్టాటకు దిగారు. దీంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. దీనిపై పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జ్, హెచ్‌సి కె.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ఇరుపక్షాలపై కేసులు నమోదు చేశామని, గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వివాదస్పద రచ్చబండ వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

జీతభత్యాలపై లేబర్ కమిషనర్ విచారణ

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసు పత్రిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల జీతభత్యాలపై ఏలూరు జాయింట్ కమిషనర్ విచారణ చేపట్టారు. మంగళవారం జాయింట్ లేబర్ కమిషనర్ తన సిబ్బందితో జిజిహెచ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డైట్ సెక్షన్ వర్కర్స్ తదితర కార్మికులతో ముఖాముఖి మాట్లా డారు. జీతాలు ఎంత చెల్లిస్తున్నారు, బోనస్ గురిం చి, ఓవర్ టైం గురించి, పే స్లిప్ ఇస్తున్నారా లేదా ఆరా తీశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధుల సమక్షంలో కార్మిక లను జీతాలు, సమస్యలు అడిగితే చెప్పలేరని తెలిపారు. ఒకవేళ చెప్పినా తదుపరి కక్షసాధింపు చర్యలు ఉంటాయన్నారు. అందుచేత కార్మికులతో విడిగా మాట్లాడాలని కోరగా అంగీకరించారు. అదేవిధంగా జిజిహెచ్‌లో శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో పిఎఫ్ విషయంలో యజమానులు చెల్లించవలసిన వాటా కూడా కార్మికుల జీతాల నుండే మినహాయిస్తున్నారని తెలిపారు. 5వ తేదీ లోపు ఏనాడూ జీతం అందలేదన్నారు. పే స్లిప్ ఇవ్వడం లేదని, బోనస్ అమలు చేయడం లేదని తెలిపారు. డైట్ విభాగంలో కూడా గత కాంట్రాక్టర్ జీతం బ్యాంక్ లో వేయలేదని, పిఎఫ్ చెల్లింపులు జరపలేదని తెలిపారు. అవసరమైతే కార్మికుల సమస్యలు రాతపూర్వకంగా తెలియజేస్తామన్నారు. జెసిఎల్ స్థాయి అధికారి జిజిహెచ్‌లో కార్మికుల సమస్యలు విచారించడం చాలా అభినందనీయమన్నారు. ఈ విచారణ లో కాకినాడ ఎసిఎల్ బుల్లిరాణి, సహ ఎఎల్‌ఒలు ఇతర సిబ్బంది, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్, మెస్ వర్కర్స్, సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కమిషనర్

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు మంగళవారం డంపింగ్ యార్డ్‌ను సందర్శించారు. ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వీచరణ్, ఇతర అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. డంపింగ్ యార్డులో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డంపింగ్ యార్డ్ నుంచి రైల్వే గేట్ వరకు రహదారిని పునరుద్ధరించాలనే ప్రతిపాదనకు సంబంధించి పనుల ప్రగతిని పరిశీలించారు. రానున్న నాలుగైదు రోజుల్లో రహదారి అభివృద్ధి పనుల ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డంపింగ్ యార్డ్ వద్ద హూపర్ టిప్పర్, ఇతర వాహనాలు లోపలకు వెళ్లేందుకు ఎదురవుతున్న ఇబ్బందులను కమిషనర్ పరిశీలిం చారు. బురదమయంగా ఉన్న ఆ ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అనువుగా ఉండేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. అలాగే ఘన, వ్యర్థ పదార్థాల నిర్వహణా కేంద్రాన్ని సందర్శించారు. తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువుగా తయారు చేసే ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. రాజా రామ్మోహన్ నగర్ ప్రాంతంలో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ పర్యటనలో ఎఇ వై.నాగేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లాజర్, తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభు త్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి విశ్వవిద్యా లయాల ప్రవేశ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాల ఆవరణలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఆమె అభినందించారు. కేంద్ర విశ్వ విద్యాలయాల ప్రవేశ పరీక్షలో దొమ్మేటి విజయ కుమార్ 113 మార్కులు సాధించి కేరళ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రంలో ప్రవేశం పొందాడన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల కొరకు నిర్వహించిన ఎపిపిజి సెట్ నందు లెక్కల్లో జొన్నాడ నాగ సత్యవేణి 20వ ర్యాంకు, మానూరి సూర్య 112 ర్యాంకు, రసాయన శాస్త్రంలో విజయకుమార్ 25వ ర్యాంకు, జంతు శాస్త్రంలో ముంజూరి మౌనిక 315 వ ర్యాంకు, రాజనీతి శాస్త్ర నందు మాసా దావీదురాజ్ 443 వ ర్యాంకు, ఆంగ్లంలో ఉగ్గిన మాళవిక 395 ర్యాంకు, ఐసెట్లోనూ తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రగడ ప్రయాగమూర్తి, చెన్నారావు, వెంకటేశ్వరరావు, సురేష్ రామారావు, మదీనా, ప్రసాద్, శ్రీలక్ష్మి, మేరీ, పుష్ప విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ సునీత

అనుమతి లేని వాటర్ ప్లాంట్ సీజ్

ప్రజాశక్తి - తాళ్ళరేవు

స్థానిక పంచాయతీ పక్షుల పుంత గ్రామం సమీపంలోని లేఔట్‌లో నిర్వహిస్తున్న సత్యశ్రీ వాటర్ ప్లాంట్‌ను అధికారులు సీజ్ చేశారు. కాకినాడ జిల్లా సహాయ ఆహార నియంత్రణ అధికారి బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు, స్థానిక అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బిఐఎస్) అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్‌లు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. బాటిల్‌పై తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కిన్ బే అనే లేబుల్ అనధికారంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. దీంతో వాటర్ ప్లాంట్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వాటర్ ప్లాంట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అనుమతులు లేని వాటర్ ప్లాంట్ లపై తక్షణమే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడుల్లో ఆర్‌ఐ రవితేజ, పంచాయతీ కార్యదర్శి నున్న శంకరనారాయణ, విఆర్‌ఒ వీరబాబు, ఫుడ్ సేఫ్టీ అధికారి కెవి.సుబ్బారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

కూటమికి తిరుగు లేదు

ప్రజాశక్తి - సామర్లకోట

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి మరో 20 ఏళ్లపాటు తిరుగు లేదని జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి అన్నారు. మంగళవారం సామర్లకోట అన్నపూర్ణ ఫంక్షన్ హాలులో టిడిపి పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్, కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి దంపతులు ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పకు అభినందన సత్కార సభ జరిగింది. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 41 వేల ఆధిక్యతతో చినరాజప్ప గెలిచి తనదైన ప్రత్యేకతను చాటుకున్నారని కొనియాడారు. నియోజక వర్గంలో కూటమి నాయకులు, కార్యకర్తల కృషి ఫలితంగానే తాను విజయం సాధించానని ఎంఎల్ఎ చినరాజప్ప అన్నారు. అందరికీ సమాన ప్రాధాన్యతను ఇస్తూ పార్టీ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఉమ్మడిగానే కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విత్తనాల వెంకట రమణ, రాజా సూరిబాబు రాజు, తదితరులు మాట్లాడారు. అనంతరం ఎంఎల్ఎ చినరాజప్పను గజమాలలు, పూల కిరీటం, దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్, తెదేపా పట్టణ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, నాయకులు కంటే జగదీష్ మోహన్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ చినరాజప్పను సత్కరిస్తున్న కూటమి నాయకులు

ఆదిత్యలో వన మహోత్సవ వారోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వనమహోత్సవ వారోత్సవం ప్రారంభం అయిం ది. మంగళవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలలో మొక్కలు నాటడంతోపాటు, అపపటికే ఉన్న మొక్కలను శుభ్రపరచటం, పాదులు కట్టడం వంటి పనులను చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విలాస్ అనిల్‌చవాన్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బికె.విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను శుభ్రపరుస్తున్న వాలంటీర్లు

రోడ్డుపై నిలిచిపోతున్న వర్షం నీరు

ప్రజాశక్తి - కరప

స్థానిక సీతమ్మ పేటలో డ్రెయినేజీలు అస్త వ్యస్తంగా నిర్మించడంతో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోతుంది. దీంతో స్థానికులు ఇబ్బంది లను ఎదుర్కొంటున్నారు. గ్రామంలోని సీతమ్మ పేటలో బిసి కళ్యాణ మండపం పక్కన ఏడాది క్రితం హడావుడిగా ఒక ప్రణాళిక లేకుండా డ్రెయినేజీని నిర్మించారు. రోడ్డు కంటే డ్రెయినేజీ నిర్మాణం ఎత్తులో నిర్మించడంతో వర్షం నీరు డ్రెయినేజీలోకి వెళ్లడం లేదు. దీంతో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆ రోడ్డు చిధ్రంగా మారింది. ఆ రోడ్డును వెళ్లాలంటే ప్రజలు నానావస్థలు పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మురుగునీరు డ్రెయినేజీలోకి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన వర్షపునీరు, రోడ్డుకు ఎత్తున డ్రెయినేజీ

కార్టూ'నిజం'



మరిడమ్మకు రెండు చోట్ల జాగరణ ఉత్సవాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆంధ్ర రాష్ట్రంలో ఏ గ్రామ దేవతకు లేని రీతిలో పెద్దాపురం మరిడమ్మకు ప్రతి ఏడాది రెండు జాగరణ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. పూర్వకాలం నుంచి కొత్త పెద్దాపురం ఏర్పడక ముందు పాత పెద్దాపురం వాసులు మరిడమ్మకు జాగరణ ఉత్సవం నిర్వహించేవారు. 1952లో మరిడమ్మ దేవ స్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖలో కలిసిన తర్వాత దేవస్థానం తరుపున మరిడమ్మ ఆలయం వద్ద జాగరణ ఉత్సవం నిర్వహి స్తున్నారు. అయితే పూర్వకాలం నుంచి వస్తున్న ఆనవాయితీలో భాగంగా పాత పెద్దాపురం వాసులు సొంతంగా డబ్బులు వేసుకుని పాత పెద్దాపురంలో కూడా జాగరణ ఉత్సవం నిర్వహి స్తున్నారు. మంగళవారం దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రామమోహన్‌రావు మాట్లాడుతూ ఈనెల 4 వ తేదీ రాత్రి మరిడమ్మ ఆలయం వద్ద అత్యంత వైభవంగా జాగరణ ఉత్సవం నిర్వహిస్తు న్నామన్నారు. ఈ ఉత్సవంలో గరగల నత్యాలు, పెద్దపులాటలు, తప్పెటగుళ్ళు, శూలాల సంబరాలు, బుట్ట బొమ్మలు, పలు జానపద కళారూపాల ప్రదర్శనలు ఉంటా యన్నారు. రథంపై అమ్మవారి ఉత్సవ మూర్తిని ఊరేగిస్తారన్నారు. అలాగే పాత పెద్దాపురంలో జాగరణ ఉత్సవం కమిటీ సభ్యులు వంగలపూడి సతీష్, లంక గోవిందు, గరగ శ్రీనివాస్ 4వ తేదీ రాత్రి వైభవంగా జాగరణ ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవంలో బండ్ల వేషాలతోపాటు జానపద కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేశామన్నారు. ముందుగా పాత పెద్దాపురంలో జాగరణ ఉత్సవం ప్రారంభమైన తర్వాతనే మరిడమ్మ ఆలయం వద్ద దేవస్థానం నిర్వహించే జాగరణ ఉత్సవం ప్రారంభమవుతుందన్నారు.



ముస్తాబు అవుతున్న మరిడమ్మ ఆలయం

నేడు పవన్ పర్యటనకు ఏర్పాట్లు

డిప్యూటీ సీఎం పవన్ పర్యటనపై సమీక్షిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

నేడు ఉప్పాడలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పర్యటించనున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అందుకు తగిన ఏర్పాట్లు చేసింది. మంగళవారం కాకినాడ ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, పెద్దాపురం ఆర్‌డిఒ జె.సీతారామారావు ఉప్పాడ ప్రాంతంలోని సూరాడ పేటలో ఉప ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం తీర ప్రాంతాన్ని పరిశీలించి మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారని తెలిపారు అలాగే నిర్మాణంలో ఉన్న మినీ హార్బర్‌ను పరిశీలిస్తారని, అక్కడున్న ఇబ్బందులను అధికారులు ఆయన దష్టికి తీసుకురానున్నారని వివరించారు. ఈ పర్యటనలో ఎంపిడిఒ నారాయణరావు, తహశీల్దార్ సుందర్‌రాజు, ఇఒపిఆర్‌డి భాస్కర్‌రావు, ఆర్‌ఐ ఎస్.పొన్నల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ సంకటంగా బెట్టింగులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఒకప్పుడు నగ రాలకే పరిమితమైన బెట్టింగుల సంస్కృతి నేడు పల్లెలకు పాకి యువతను అప్పుల ఊబిలోకి దింపుతుందని న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు అన్నా రు. మంగళవారం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సరదాగా బెట్టింగులు మొదలుపెట్టి కాస్త డబ్బులు రాగానే ఆశ పెరిగి ఉన్నదంతా ధారపోసి చివరకు డబ్బులు పోగొట్టుకుంటున్నారని అన్నారు. బెట్టింగులను నిలువరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, ఎస్. శ్రీ నగేష్ పాల్గొన్నారు.

సదస్సులోమాట్లాడుతున్న న్యాయవాది శ్రీనివాసరావు

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య కేసులో నిందితుడికి జైలు

ప్రజాశక్తి - ఉంద్రాజవరం

వివాహిత ఆత్మహత్య చేసుకున్న కేసులో మహిళా కోర్టు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి నిందితునికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.3వేల జరిమానా విధించారని ఉంద్రాజవరం ఎస్ఐ వి.అప్పలరాజు తెలిపారు. 2020లో మండలంలోని వేలివెన్నులో జరిగిన ఆత్మహత్య కేసులో నేరం రుజువు కావడంతో మహిళా కోర్టు జిల్లా న్యాయమూర్తి, నిందితుడు సిర్రా లక్ష్మణరావుకు ఈ శిక్ష విధించారన్నారు. దీనిపై అప్పటి ఎస్ఐ ఎల్.అవినాష్ కేసు నమోదు చేశారన్నారు. నిందితుడు సిర్రా లక్ష్మణరావుని అరెస్టు చేసి, పూర్తి విచారణ అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. నేరం రుజువుకావడంతో జైలు, జరిమానాను న్యాయమూర్తి విధించారన్నారు.

శిలాఫలకం ధ్వంసం కేసులో నిందితుల అరెస్ట్

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని కేదార్లంక గ్రామంలో గ్రామ పంచాయతీ గోడనున్న నవరత్నాల శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితులను గుర్తించినట్లు అంగర ఎస్ఐ అందే పరదేశి తెలిపారు. మంగళవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామ కార్యదర్శి సిహెచ్ వివి నరసింహరావు ఫిర్యాదు మేరకు ఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు. అనుమానితులుగా ఉన్న ముగ్గురు నిందితులు అన్యం పురుషోత్తం ,యర్రం శెట్టి రాజు, కొమ్మిశెట్టి సాయిలను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

విఆర్ఒలకు ఎంపిడిఒ అభినందన

చాగల్లు : రుగ్మతలతో ఆసుత్రిల్లో చికిత్స పొందుతున్న పింఛను లబ్ధిదారులకు పింఛన్లు అందించిన విఆర్ఒలను ఎంపిడిఒ నాతి బుజ్జి అభినందించారు. చాగల్లు మండలం ఎస్.ముప్పవరానికి చెందిన వాకా నరసింహమూర్తి అనారోగ్యానికి గురై రాజమండ్రి జిఎస్-ఎల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న విఆర్ఒ కెవివి.సత్యనారాయణ రాజమండ్రిలోని జిఎస్-ఎల్‌కు వెళ్లి పింఛను అందించారు. అలాగే చాగల్లు-3 సచివాలయ వెల్ఫేర్ సహాయకులు చిడిపి రాజేష్ కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పింఛనుదారు సావిత్రి వద్దకు వెళ్లి పింఛను అందించారు.

అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం

తాళ్లపూడి : మండలంలోని పైడిమెట్టలో సోమవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో తమ ఇల్లు పూర్తిగా దగ్ధమైందని, కట్టుబట్టలతో మిగిలామని బాధితుడు దేవరపల్లి కిషోర్ తెలిపారు. రెవెన్యూ అధికారులు సంఘటన ప్రదేశాన్ని సందర్శించి బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైసిపి ఎస్‌సి సెల్ కొవ్వు నియోజకవర్గ అధ్యక్షులు యాళ్ల బాబూరావు ఎంపిపి జొన్నకూటి పోసిరాజు మంగళవారం కిషోర్ కుటుంబాన్ని పరామర్శించారు. 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. అధికారులతో సంప్రదించి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

విద్యుత్ భద్రతా దినోత్సవం ముగింపులో పాల్గొన్న రాక్ ప్రతినిధులు

ముగిసిన జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవం

ప్రజాశక్తి - సామర్లకోట

రాక్ సిరామిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ విద్యుత్ అధికారి హెచ్.శాంతారావు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ పట్ల భద్రత పాటించాలన్నారు. ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా విద్యుత్ భద్రతా ప్రమాణాలను విధిగా పాటిస్తున్న ఎలక్ట్రికల్ విభాగం హెడ్ శ్రీనుబాబు, టీం మెంబర్స్, భద్రత అధికారి బాలాజీని టైల్స్ ప్లాంట్ హెడ్ వినోద పైక వాసుదేవ, హెచ్ఆర్ హెడ్ టి.నిరజ్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ వేర్ హెడ్ చెల్లదుర్రై, పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్ శవి జిఎస్.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన పిల్లి దంపతులు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనినివాస రావును మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం విశాఖపట్నంలోని వారి వారి కార్యాలయాల్లో వారిని కలిసి శాలువాలు, పూలగుచ్ఛాలతో సత్కరించారు. వారిని కలిసిన వారిలో నాయకులు తాతపూడి రామకృష్ణ, కొమిరిశెట్టి నరసింగారావు, మద్దూరి స్వామి, ఎలగా లోవరాజు, కాళ్ళ శ్రీనివాస్, బొజ్జా సాంబశివరావు, ఏడుకొండలు, సతీష్, బాదం వరలక్ష్మి ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ మేనేజర్‌గా లోవకృష్ణ

బ్యాంకు మేనేజర్ ని అభినందిస్తున్న ఉంగరాల, తదితరులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

యూనియన్ బ్యాంక్ (ఆంధ్ర బ్యాంక్) కొత్త మేనేజర్‌గా పి.లోవకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె సిరి సంస్థ ప్రతినిధి మురళీధర్, స్థానికులు సతీష్ రాజు, సోమరాజు పాల్గొన్నారు.

నేర చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నూతనంగా అమల్లోకి వచ్చిన నేరచట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ముమ్మిడివరం సిఐ ఎన్.కొండయ్య అన్నారు. ముమ్మిడివరంలో మంగళవారం ఎస్ఐ సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన నేర చట్టాల అవగాహనా సదస్సులో సిఐ మాట్లాడారు. స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

4న బంద్‌ను జయప్రదం చేయాలి

వినతిపత్రం అందిస్తున్న విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు

ప్రజాశక్తి - గండేపల్లి

విద్యారంగ పరిరక్షణ కొరకు ఈ నెల 4న దేశవ్యాప్తంగా జరుగుతున్న విద్యా సంస్థల బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల జెఎసి కోరింది. మంగళవారం స్థానిక ఎంఇఒ కెహెచ్.నాయక్‌కు ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు(వి) జిల్లా ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్షలు రాసి నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్‌టిఎను రద్దుచేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, పాఠశాలల మూసివేతను ఆపాలని, విభజన చట్టంలో ఎపికి కేంద్రం ఇస్తానన్న 11 జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్‌ను ప్రభుత్వ, ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు సహకరించాలని ఆయన కోరారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఒ

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని మామిళ్ళ దొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ-1 వై.శివరామకృష్ణయ్య మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల నైపుణ్యాలను ప్రతి తరగతికి వెళ్లి ఆయన పరిశీలించారు. ప్రతి తరగతి విద్యార్థిని, విద్యార్థుల వర్క్ బుక్ కరెక్షన్స్, టెక్స్ట్ బుక్ కరెక్షన్స్, సిలబస్‌ను పరిశీలించారు. విద్యార్థులు అందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సందర్శించారు. పాఠశాల రోలు పెంచాలని, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్, ర్యాలీ వంటి కార్యక్రమాలను అమలు చేయాలని హెచ్‌ఎంను ఆయన ఆదేశించారు. ఈ పర్యటనలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

చాగల్లులో 99.28 శాతం పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలంలో సచివాలయ ఉద్యోగులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో 9,503 పెన్షన్లకు 9,433 పెన్షన్లను 99.28 పంపిణీ చేయడం జరిగింది అని ఎంపీడీవో ఎన్ బుజ్జి తెలిపారు

డయేరియాపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

స్టాప్ డయేరియాపై అవగాహన

ప్రజాశక్తి - కరప

మండలంలోని వేళంగి పిహెచ్‌సి పరిధిలోని గ్రామాల్లో స్టాప్ డయేరియాపై అవగాహన కార్యక్రమాన్ని పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ క్రాంతి సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం ఎన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రభాకర్‌తో కలిసి వేములవాడ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లోని నీటి వనరులలో డయేరియా నిరోధక చర్యలు, క్లోరినేషన్, హెచ్2ఎస్ పరీక్షల గురించి వివరించారు. 5 సంవత్సరాల లోపు బాల బాలికలకు రెండు నెలలపాటు ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్లు పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఉపాధి హామీ కూలీలకు చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు కోరారు. మంగళవారం డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని అందించి ఉపాధి వేతనదారులకు బకాయి వేతనాలు వెంటనే ఇప్పించాలని, మేట్స్‌కి సెల్‌ఫోన్‌లు ఇచ్చి రీఛార్జ్ అమౌంట్‌ను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మందనక్క తణుకురాజు, వస్మా రెడ్డిపాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబుడ్స్ మెన్ జ్యోతి

ఉపాధి సామాజిక తనిఖీలపై బహిరంగ సమీక్ష

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని 17 గ్రామ పంచాయతీలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీల ఫలితాలపై బహిరంగ సమీక్ష నిర్వహించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో 1769 పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. దీనికి సంబంధించి వేతనాల రూపంలో రూ.6,40,80,063, సామాగ్రి రూపంలో రూ.7,58,661లు మొత్తంగా రూ.6,48,38,724 లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆయా పంచాయతీల వారీగా జరిగిన సామాజిక తనిఖీ ఫలితాలను అధికారులు బహిరంగపర్చారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వెంకటలక్ష్మి, ఇతర అధికారులు వసంత మాధవి, జ్యోతి, తేజస్విని, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KONDEPATI RAMACHANDRA RAO,** S/o K.SUBBARAO, R/o D.No. 4-199, Kondepati vari Street, Cherukumilli Road, Duddukuru, West Godavari Dist - 534313, Andhra Pradesh. I have changed my name from **KONDEPATI SRI RAMACHANDRA RAO** (Old Name) to **KONDEPATI RAMACHANDRA RAO** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **KONDEPATI RAMACHANDRA RAO.**

CHANGE OF NAME

I **KAVITHA DASARI**, W/o KONDEPATI RAVINDRA BABU, R/o. Green Meadows, H.No: 116-4-167/A, Plot-27, Gadala, Rajahmundry - 533102, E.G.Dist, Andhra Pradesh. I have changed my name from **KAVITHA KONDEPATI** (Old Name) to **KAVITHA DASARI** (New Name). Hence after all my documents and correspondence will be continue with my new name **KAVITHA DASARI.**

ఒరిజినల్ దస్తావేజు పోయినది

అన్నదాత శ్రీనివాసరావు, S/o.శేషగిరిరావు, డోరునెం.10-7-9/1, రంగ్రీజ్‌పేట, రాజమండ్రి, తూ.గో.జిల్లాలో నా యొక్క ఒరిజినల్ లింక్ దస్తావేజు అయిన స్వాధీన క్రయ అగ్రిమెంట్‌తో కూడిన ఇర్రివోకబుల్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ **Dt.01-07-2019 Doc.No. 6416/2019 SRO-RJY** దస్తావేజు **ది.20-6-2024**వ తేదీన రాజమండ్రి దేవీచౌక్ సెంటర్ వద్ద కలర్ జిరాక్స్ నిమిత్తం వెళ్లుచుండగా దేవీచౌక్ సెంటర్‌లో పడిపోయినది. ఎవరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియ పర్చవల్సిందిగా కోరుచున్నాను.

అన్నదాత శ్రీనివాసరావు, డోరునెం.10-7-9/1, రంగ్రీజ్‌పేట, రాజమండ్రి, తూ.గో.జిల్లా.
సెల్: 9247189030

దస్తావేజులు పోయినవి

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, చొప్పెల్ల గ్రామం, డో.నెం. 5-321 కాపురస్తులు మడక జనార్ధనరావు గారి కుమారుడు రమేష్ యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంటు ది. 20-7-2000వ తేదీన ఆలమూరు సబ్-రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్ట్రీ కాబడిన దస్తావేజు నెం. 1214/2000 గా గల ఒరిజినల్ ది. 16-6-2024 తేదీన నేను ఆలమూరులో గల ఎలక్ట్రికల్ ఆఫీసు వద్ద జిరాక్స్ తీసుకుని వెళ్ళుచుండగా మార్గ మధ్యమంలో సదరు దస్తావేజులు పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికినచో క్రింది అడ్రసుకు అందించవలసిందిగా కోరి ప్రార్థించుచున్నాము.

మడక రమేష్, S/o. జనార్ధనరావు
డో.నెం. 5-321, చొప్పెల్ల, ఆలమూరు మండలం
సెల్: 97015 27491

మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 1002/2023
I.A. 1003/2023
O.S. 149/2022

Between:
శ్రీమతి దిర్సుమిల్లి శ్రీధనలక్ష్మి -పిటీషనరు/వాది
AND
మానేపల్లి వెంకట సత్య రామచంద్రరావు (died) వగయిరా -రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్
To:
రెస్పాండెంట్-4: మానేపల్లి ఆదిత్యకుమార్, S/o. లేటు వెంకట సత్య రామచంద్రరావు, పెద్దేవం, తాళ్ళపూడి మండలం, తూ॥గో॥జిల్లా.

యీ నెంబరు దావాలో I.A. 1002/2023 మరియు I.A. 1003/2023 పిటీషనులలో మీరు నోటీసులు బుద్ధిపూర్వకంగా తీసుకొనకుండా Avoid చేయుచున్నందున మీరు **ది. 30-7-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది వారితో గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలియచేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

గర్రే శ్రీనివాసరావు
పిటీషనరు తరపు న్యాయవాది
కొవ్వూరు, తూ॥గో॥జిల్లా
కొవ్వూరు
29-6-2024 సెల్: 9912211555

ప్రకటన
మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి వారి కోర్టులో, అనకాపల్లి
H.M.O.P. 22/2024

Between:
శ్రీ కనుపూరి సీతారామాంజనేయ సాయి శర్మ -వాది
మరియు
శ్రీమతి కనుపూరి (మహాపాత్రో) శివాని -ప్రతివాది

Summons To:
శ్రీమతి కనుపూరి (మహాపాత్రో) శివాని, W/o. సీతారామాంజనేయ సాయిశర్మ, D/o. మహాపాత్రో హరి, R/at గోపాలపురం విలేజ్, రావులపాలెం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పిన్: 533274.

పై నెంబరు దావాలో కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను ప్రతివాదికి సమన్లు పంపించినను ఉద్దేశ్యపూర్వకంగా Avoid చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము ఈ పేపరు ప్రకటన ఇవ్వబడినది. కావున మీరు **తేది. 29-7-2024న ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

Smt. BOGGARAPU ANNAPURNA
అనకాపల్లి Advocate, Anakapalli
ది.01-7-2024 Cell: 9100637759

ప్రకటన
మహారాజశ్రీ ఒకటవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు రాజమహేంద్రవరం
ఐ.ఏ. నెం. 35/2024 ఇన్
ఐ.ఏ. నెం. 1388/2014 ఇన్
ఒ.ఎస్ .నెం : 664/2014

బిట్వీన్:
వివేక్ రామకృష్ణన్ ...పిటీషనర్
మరియు
మాధవరపు శ్రీనివాసరావు వగైరాలు ...రెస్పాండెంట్స్

టు:
1. మాధవరపు శ్రీనివాసరావు, తండ్రి: రామారావు, హిందూ, వయస్సు 45 సం.లు, ప్రైవేటు ఉద్యోగము, నివాసము, కోటి గ్రామము, కోరుకొండ మండలం, తూర్పుగోదావరి జిల్లా.
...రెస్పాండెంటు నెం. 1/వాది

పిటీషనరు మీ పై వేసిన పై తెలిపిన అటాచ్ మెంటు రైస్ పిటిషను కేసులో మీరు రెస్పాండెంటు నెంబరు 1 అయి ఉన్నారు. పై కేసులో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు అనేక నోటీసులు పంపినను మీరు తీసుకొనలేదు. కావున ఇందు ద్వారా తెలియచేయుట ఏమనగా పై పిటిషనులో మీ యొక్క హాజరు నిమిత్తము ది. 22-07-2024 న ఉదయము 10-30 ని॥లకు వాయిదా వేయుట వలన సదరు పై తెలిపిన తేదీ సమయాన మీరు కోర్టు వారి యెదుట మీ వాద ప్రతివాదనకు సంబంధించిన యావత్తు దస్తావేజులతో సహ హాజరు కావలసినదిగా లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(బై ఆర్డర్)
షేక్ బాజీ, అడ్వకేట్
రాజమహేంద్రవరము, విజయవాడ
తేదీ.02-07-2024 సెల్: 8341139575

ప్రకటన
మహారాజశ్రీ భీమవరం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) భీమవరం, ప॥గో॥జిల్లా వారి కోర్టులో
O.S. No. 289/2008

Between:
వాది: వావిలాల విజయలక్ష్మి
Vs
ప్రతివాదులు: వావిలాల లక్ష్మీకాంతం మరియు వగైరాలు

4వ ప్రతివాది: బేత ఇందిరదేవి, W/o. కృష్ణ, గుడ్డిగూడెం, గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా.
5వ ప్రతివాది: మోటుపల్లి నాగ వెంకట లక్ష్మణరావు, S/o. రామారావు, మాదివాడ, ఆకివీడు మండలం, ప॥గో॥జిల్లా.

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది బేత ఇందిరాదేవి మరియు 5వ ప్రతివాది మోటుపల్లి నాగ వెంకట లక్ష్మణరావు గార్లకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినప్పటికి అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము పై 4, 5 ప్రతివాదులకు **ది. 30-07-2024వ సం॥ తేదీన ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని ఎడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

(By Order)
కూనపరాజు గోపాలకృష్ణంరాజు
ప్రాంతం: భీమవరం వాది తరపు అడ్వకేట్
తేది: -07-2024 భీమవరం

యానాం వార్తలు

హోంగార్డ్ పరీక్షల్లో యానాం అభ్యర్థుల ప్రతిభ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి, మాహే, కారైకాల్ రీజియన్ పరిధిలోని పుదుచ్చేరి పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న హోంగార్డు పోస్టులకు నిర్వహించిన పరీక్షల్లో యానాం అభ్యర్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పుదుచ్చేరి వ్యాప్తంగా 290 హోంగార్డ్ పోస్టులకు నిర్వహించిన రాత పరీక్షల ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో యానాంకు చెందిన 25 మంది ఉత్తీర్ణత సాధించారు. మరో 9 మంది వెయిటింగ్ లిస్టులో ఉన్నారు. వీరికి త్వరలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ ఉంటుంది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హోంగార్డులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

యానాం రక్షిత మంచినీటి సరఫరా విభాగంలో నిర్వహణ పనులు జరుగుతున్నందున బుధవారం సాయంత్రం పలు ప్రాంతాలకు నీటి సరఫరా ఉండదని ప్రజాపనుల శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యం గా మెట్టకూరు, గోపాల్‌నగర్, అంబేడ్కర్ నగర్, ఫ్రాన్సుతిప్ప, కురసాంపేట ప్రాంతాలవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

సమతుల్య ఆహారంతోనే ఆరోగ్యం

కాకినాడ రూరల్ : రోజు మనం తీసుకునే ఆహారంలో పప్పులు, తృణధాన్యాలు, కూరగాయలు వంటివి సమతుల్యంగా తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని పోషకాహార నిపుణులు పి.పార్థసారథి అన్నారు. మంగళవారం బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, యనమల రామం, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాబు, పవన్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

కడియం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు కడియంలో పెన్షన్ లబ్ధిదారులు, కూటమి నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడారు. కూటమి వచ్చి ఇంటింటా ఆనందం తెచ్చిందన్నారు. గత పాలకులు చేసిన విమర్శలకు ధీటుగా పింఛన్ల పంపిణీ సాగిందన్నారు. వాలంటీర్లు లేకున్నా తొలిరోజే ఏకంగా 96.31 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందన్నారు.

నేడు పెద్దాపురంలో శాంతి ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

ఇండియన్ క్రిస్టియన్ డే సందర్భంగా క్రాప్స్ ఆధ్వర్యంలో నేడు పెద్దాపురం పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు క్లాప్స్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక లూథరన్ హైస్కూల్ నుంచి ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు, పలు వీధుల మీదుగా కొనసాగి లూథరన్ హైస్కూలు వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సమాజానికి చెందిన వారు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024

ఎంట్రీలకు ఆహ్వానం



ప్రియమైన మిత్రులారా!

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు దాటింది. కోవిడ్ కాలం మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2024 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ పాత్రికేయులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావుతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని అంశంపై మానవాసక్తికర వార్తా కథనాలను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2023 మే 1నుంచి 2024 జూన్ 18వ తేదీ వరకు తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమైన మానవాసక్తికర కథనాలను మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం జతచేసి పంపాలి. ఒక వ్యక్తి రెండు కథనాలకు మించి పంపకూడదు. తమ దృష్టికి వచ్చిన ఇతరుల కథనాలను ఎవరైనా సూచించవచ్చు కూడా. ప్రజాశక్తి సంస్థ జర్నలిస్టులు ఈ విభాగంలో పంపనవసరం లేదు. ఎంట్రీలు 2024 జులై 18 నాటికల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2024 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2024 ఆగస్టులో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా
ప్రజాశక్తి సాహితీ సంస్థ,
ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ,
తాడేపల్లి, గుంటూరు జిల్లా,
పిన్‌కోడ్-522501, ఇ మెయిల్
అడ్రస్: psmhaward@gmail.com

కార్యదర్శి
(ఎంవిఎస్ శర్మ)
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ఆస్పత్రులకు వెళ్లి పింఛన్ అందజేత

ప్రజాశక్తి - యంత్రాంగం

కిర్లంపూడి మండలానికి చెందిన జగపతినగరం గ్రామ వాసి కోడెల సూర్యనారాయణ ఇటీవల పాము కాటుకు గురయ్యాడు. దీంతో ఆయన కొద్ది రోజులుగా కాకినాడ ప్రభుత్వాసుత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలోనే సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అందించిన పింఛన్‌ను అందించేందుకు సచివాలయ సిబ్బంది వెళ్లగా ఆసుపత్రిలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు సమాచారం ఇచ్చారు. దీంతో సచివాలయ సెక్రటరీ డి.వీరబాబు, ఒకటో వార్డు మెంబర్ ఆళ్ళ శ్రీమన్నారాయణ కలిసి కాకినాడ ఆసుపత్రికి వెళ్లి బాధితుడికి పింఛన్‌ను అందించారు. ఆసుపత్రికి వచ్చి పింఛన్ అందించిన వారికి రోగి సూర్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. **పెద్దాపురం** మండలంలోని తిరుపతి గ్రామానికి చెందిన బేదంపూడి చిట్టబ్బాయి అనారోగ్యంతో కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్టు తెలుసుకుని సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ దుర్గాప్రసాద్ మంగళవారం అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశారు. ఆసుపత్రికి వెళ్లి పింఛన్ పంపిణీ చేసిన దుర్గాప్రసాద్‌ను సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి అభినందించారు. **కాజులూరు** మండలంలోని ఆర్యవటం గ్రామానికి చెందిన ఇద్దరు వికలాంగుల్లో ఒకరు కాకినాడ జిజిహెచ్‌లోనూ, మరోకరు ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా వారు కాకినాడలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న బాబీ మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయ సిబ్బందితో కలిసి మంగళవారం లబ్ధిదారులు బండి సూరిబాబు, మేడిశెట్టి అన్నవరం వద్దకు వెళ్లి పింఛన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది శ్రీనివాస్, శివ, బాబీ యువసేన నాయకులు చందాల వీరబాబు, యరకం నాగు పాల్గొన్నారు.

తిరుపతి గ్రామానికి చెందిన రోగికి పింఛను అందిస్తున్న ఉద్యోగి

ఆర్యవటం గ్రామానికి చెందిన రోగికి అందిస్తున్న సిబ్బంది

జగపతినగరం లబ్ధిదారునికి పింఛను అందిస్తున్న సిబ్బంది

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.P. NO. 16 OF 2024

BETWEEN:
Vattam Sai Kumar, S/o.Subrahmanyam, Hindu, Aged 29 years, D.No. 37-5-15, NTR Statue Street, Beside Siva Rama Colour Lab, Innespeta, Rajahmundry. ***...Petitioner***
AND
1. Gunti Vinay, S/o Not Known, Hindu, Aged 33 years, Behind APR Praveen's Crystal Avenue, RTC Colony, Saheb Nagar, Hyderabad, Telangana 500070.
2. Majji Devi, D/o Not Known, Hindu, Aged 27 years, Beside Srirama Colony Lab, Innespeta, Rajahmundry, 533101.
3. Girirajula Nagaraju, S/o Not Known, Hindu, Aged 41 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011. Ph.9700001619.
4. Kandula Varahalasetti, S/o Not Known, Hindu, Aged 29 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038. Ph.9652154510
5. Madagoni Hari Krishna, S/o Not Known, Hindu, Aged 29 years, Opposite Hanuman Kirana Shop, Bank Colony, Munuganoor, Hayath Nagar, Hyderabad-501511.
6. Kommara Raj Kiran,S/o Not Known, Hindu, Aged 30 years, Samsrigudem, Nidadhavole, West Godavari Dt.,
7. Kondaveti Venkateswarlu, S/o Not Known, Hindu, Aged 30 years, Plot No. 701/A, 4 th Floor, Road No. 36, Jubli Hills, Hyderabad, Telangana, 500033. Ph.8096232188.
8. Vuda Laxman, S/o Not Known, Hindu, Aged 29 years, Masjid Centre, Kakinada.
9. Madadapu Taraka Raghava, S/o Not Known, Hindu, Aged 28 years, H.No. 124, Flat No. 007, 4th cross, Chandrareddy Layout, Near Happy Kids School, Channasandra, Banglore, Karnataka State- 560067.
10. Nanini Suresh, S/o Not Known, Hindu, Aged 30 years, Plot No. 701/A, 4 th Floor, Road No. 36, Jubli Hills, Hyderabad, Telangana, 500033.
11. Chalumuri Satish Kumar, S/o Not Known, Hindu, Aged 30 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana-500011.
12. Thommandru Abhisheik, S/o Not Known, Hindu, Aged 26 years, Behid KCR Apartments, Near Market, Vanasthalipuram, Hyderabad, Telangana 500070.
13. Arasavalli Yashoda Krishna, S/o Not Known, Hindu, Aged 27 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
14. Nalla Dinesh, S/o Not Known, Hindu, Aged 31 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011.
15. Pola Bhagawan, S/o Not Known, Hindu, Aged 29 years, D.No. 9-2-65/A, Hasmathpet, Old Bowenpally, Hyderabad, Telangana 500011.
16. N Chandana, D/o Not Known, Hindu, Aged 26 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
17. Bandaru Shiva Kumar, S/o Not Known, Hindu, Aged 29 years, Beside Axis Bank Street, Dead end House, 2 nd Floor, SR Nagar, Hyderabad 500038.
18. Koka Jayasri, D/o Not Known, Hindu, Aged 28 years, Beside Srirama Colony Lab, Innespeta, Rajahmundry, 533101.
19. Indu Gujjar, D/o Not Known, Hindu, Aged 28 years, Sanivarapupeta, Eluru.
...Respondents

పై గ్రంధములో పిటిషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా/ దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంట్సుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల **ది. 10-07-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

వాయిదా: 10-07-2024
రాజమండ్రి, 02-7-2024 **ఎ.సునీల్,** అడ్వకేట్, రాజమండ్రి